# విజ్ఞాన్‌లో ప్రతిభా పురస్కార్ స్కాలర్‌షిప్స్

చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ జూనియర్ కళాశాల, గుంటూరు పట్టణంలోని పెద్ద పలకలూరు నందు గల విజ్ఞాన్ మహిళా జూనియర్ కళాశాలల్లో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు '' విజ్ఞాన్ ప్రతిభా పురస్కార్'' పేరుతో నిర్వహించే ప్రవేశ పరీక్షలో సత్తాచాటిన విద్యార్థులకు ఇంటర్మీడియట్‌లో స్కాలర్‌షిప్స్ అందజేస్తామని విజ్ఞాన్ విద్యాసంస్థల సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రవేశ పరీక్షలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభ ఆధారంగా 75 శాతం నుంచి 25 శాతం వరకు ఫీజులో రాయితీను అందజేస్తామన్నారు. వచ్చే సోమవారం నుంచి ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రవేశ పరీక్షలను వడ్లమూడి జూనియర్ కాలేజ్, గుంటూరు పట్టణంలోని పెద్ద పలకలూరు నందు గల విజ్ఞాన్ మహిళా జూనియర్ కళాశాలలో కూడా నిర్వహిస్తామన్నారు. విజ్ఞాన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జే.మోహనరావు మాట్లాడుతూ గత 46 సంవత్సరాలుగా పరిమిత సంఖ్యలో ప్రవేశాలు కల్పిస్తూ ప్రతి ఒక్క విద్యార్థి విజయమే లక్ష్యంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పోటీ పరీక్షలకు తగిన విధంగా తాము అందజేస్తున్న అత్యున్నత స్థాయి విద్యావిధానం వల్లనే తమ విద్యార్థులు అన్ని పోటీ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ జే.మోహనరావు, వై.వెంకటేశ్వరరావు, కళాశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

**ఫోటోరైటప్ :** కార్యక్రమంలో మాట్లాడుతున్న విజ్ఞాన్ విద్యాసంస్థల సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ జే.మోహనరావు, వై.వెంకటేశ్వరరావు, కళాశాల అధ్యాపక సిబ్బంది